## బస్సు కోసం కూర్చున్న యువతులను ఢికొట్టినా రెడీమిక్స్ లారీ

### యువతులకు తీవ్రగాయలు

### చికిత్స నిమిత్తం శ్రీకర్ అస్పత్రికి తరలింపు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 10 :**

పనికి వెళ్లేందుకు బస్సుకోసం వేచి చూస్తున్న యువతులను రెడీమిక్స్ లారీ ఢి కొట్టింది ఈ ప్రమాదంలో ఆ ఇద్దరు యువతులకు తీవ్ర గాయాలు తగిలాయి. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేటస్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. తూంకుంట మునిసిపల్ అంతాయి పల్లి కి చెందిన గాయత్రి, భవాణి లు నగరంలో కాల్ సెంటర్ లో పని చేస్తున్నారు. అంతాయి పల్లి కి బస్సు సౌకర్యం లేనందున సోమవారం ఉదయం బస్సుకోసం బిట్స్ చౌరస్తా లో వెదురు వనం సమీపంలో వేచి ఉన్నారు. అదే సమయంలో అంతాయి పల్లి నుండి తుంకుంట వైపు వస్తున్న రెడీమిక్స్ లారీ ఎదురుగా వస్తున్న కారును తప్పించ బోయ్ రోడ్డు పక్కన కూర్చున్న యువత్తులను ఢి కొట్టి ఈడ్చుకెళ్ళింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయలపలైన వారిని నగరంలోని శ్రీకర అస్పత్రి కి తరలించారు. ఈ విషయం అంతాయి పల్లి గ్రామస్తులకు తెలియడం తో రోడ్డు పై బైట యించి ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామస్తులను సముదయించడం తో రాస్తారోకో విరమించారు. రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు తీసుకోవడం తో పాటు భాధితులకు న్యాయం చేయాలని కలెక్టరెట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు.





## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

### నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి

### అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి10తెలంగాణ వీణ÷**

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

G9 TV తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

For Advertisements
8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

## జనవాసాల మధ్య కమర్శియల్ నిర్మాణంతో పార్కింగ్ సమస్య.

### అధికారులు చర్యలు తీసుకోవాలంటూ తార్నాక వాసుల నిరసన.

### రెసిడెన్షియల్ పర్మీషన్తో కమర్షియల్ భవన నిర్మాణం.

**తెలంగాణ వీణ/తార్నాక:**

జనవాసాల మధ్య కమర్షియల్ కార్యకలాపాలకు అనుమతిస్తే పార్కింగ్‌సమస్య తలెత్తుతుందని స్థానిక కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం పలువురు తార్నాక కాలనీ వాసులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తార్నాక వాసులు మాట్లాడుతూ తార్నాక లేన్ నెంబర్ 5, స్ట్రీట్ నెంబర్ 14 లో 200 గజాల స్థలంలో ఓ వ్యక్తి జీహెచ్ఎంసీ నుంచి జీ ప్లస్ టు రెసిడేన్షియల్ కొరకు మాత్రమే పర్మీషన్ తీసుకున్నారు. క్రింద పార్కింగ్కు వదిలేసి పైన రెండు అంతస్తుల నిర్మాణానికి మాత్రమే పర్మీషన్ ఇచ్చారు. కానీ నిబంధనలు ఖాతరు చేయకుండా జీ ప్లస్ టు తో పాటు అదనపు అంతస్తు. ఓ పెంట్ హౌజ్ను నిర్మాణం చేశారు. ఆ బిల్డింగ్కు క్రింద పార్కింగ్కు కెటాయించిన ప్రదేశంలో నిబంధనలు ఖాతరు చేయకుండా కమర్షియల్ అవసరాల కోసం 10 షట్టర్లు ఏర్పాటు చేశారు. రెసిడేన్షియల్ బిల్డింగ్ను మొత్తం కమర్షియల్ బిల్డింగ్ గా మార్చివేశారని వివరించారు. దీంతో జనవాసాల మధ్య పార్కింగ్ సమస్య ఉత్పన్నమవుతుందనే విషయమై సంబంధిత బిల్డింగ్ యజమానితో స్థానికులు మాట్లాడినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలనీలోకి వెళ్లే రోడ్డును బ్లాక్ చేసేలా క్రింది వరకు మెట్ల నిర్మాణం, లిఫ్టు వెళ్లే మార్గాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాటుగా తార్నాక స్ట్రీట్ నెం 1 నుంచి నాచారం వెళ్లే స్ట్రీట్ నెంబర్ 14 రోడు కోసం కెటాయించిన ప్రదేశాన్ని పార్కింగ్ కోసం ఆక్రమించాడనీ తెలిపారు. ఈరోడ్డును బ్లాక్ చేసేలా క్రింది వరకు మెట్ల నిర్మాణం. లిఫ్టు వెళ్లే మార్గాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాటుగా తార్నాక స్ట్రీట్ నెం 1 నుంచి నాచారం వెళ్లే స్ట్రీట్ నెంబర్ 14 రోడ్డు కోసం కెటాయించిన ప్రదేశాన్ని పార్కింగ్ కోసం ఆక్రమించాడనీ తెలిపారు. ఈ విషయమై సికింద్రాబాద్ డిప్యూటీ కమీషనర్కు రెండు పర్యాయాలు ఫిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నారు. లేనిచో ఈ విషయమై కాలనీ వాసులం అంతా కలిసి ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు న్యాయపోరాటానికి సిద్ధం అవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఐపిఎస్ జగన్నాధరెడ్డి, రిటైర్డు సీఈఓ వెంకట్రెడ్డి, ఉపేందర్, సుశీల్ సింగ్, శివప్రసాద్, నరేందర్రెడ్డి తదితరులున్నారు.





## ఉమ్మడి నాలుగు జిల్లాల పట్టభద్రుల్లారా తస్మాత్ జాగ్రత్త

### టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్-బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి మద్దతిస్తున్న బిఆర్ఎస్ సత్తా ఉన్నా నాయకుడిగా గుర్తించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యావేత్త నరేందర్ రెడ్డిని ఎంపిక చేయడం జరిగిందని. ఇతనిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఉమ్మడి నాలుగు జిల్లాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నా మని టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కరీంనగర్ లోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద ఉమ్మడి నాలుగు జిల్లల పట్టబద్రుల సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరై న అనంతరం మీడియా తో మాట్లాడారు.పదేళ్ల కేసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువైనా ఉన్నా తెలంగాణలో బీజేపీ ఎంపీలను గెలిస్తే బడ్జెట్ లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డే అన్నారు.బండి సంజయ్ కేంద్ర మంత్రికి తక్కువ.కార్పొరేటర్ కి ఎక్కువ, బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందడం



ఆనవాయితీగా మారింద న్నారు.ఓటు అడగడానికి వచ్చే బీజేపీ నేతలను పట్టభద్రులు నిలదీయాల న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని,మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చాం, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రికార్డు స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయ న్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో తొలిసారి కుల గణన సర్వే చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంద న్నారు.బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకంనామినేషన్ ర్యాలీ చూస్తుంటే నరేందర్ రెడ్డి గెలిచారన్న భావన కలుగుతుందన్నారు. పట్టభద్రుల సమస్యల కోసం నరేందర్ రెడ్డి కృషి చేస్తారని హామీ ఇస్తున్నామన్నారు. మెదక్. నిజామాబాద్, కరీంనగర్. ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రులు. మంత్రులు. ఎమ్మెల్యే లు, మాజీ జడ్ పి టి సి ఎం పి పి లు నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి నాసా ప్రాజెక్ట్ కు నారాయణ విద్యార్థుల ఎంపిక

**తెలంగాణ వీణ/నాచారం :**

అంతర్జాతీయ స్థాయిలో నేషనల్ స్పేస్ సొసైటీ అమెరికా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతుని విద్యార్థులు చేసిన "ఎక్స్ట్రా టెర్రిస్ట్రియల్ లైఫ్" ప్రాజెక్టు కు గాను గౌరవప్రదమైన ప్రస్తావన పురస్కారం దక్కింది.2024 అక్టోబర్- నవంబర్ లో నిర్వహించిన "లైవ్ ఇన్ హెల్తీ స్పేస్" పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా "11" "దేశాల మండి "164" ప్రదేశాలలో 9028 మంది విద్యార్థులు పాల్గోన్నారు.బంగ్లాదేశ్, బల్గేరియా, కెనడా, ఐస్లాండ్, ఇండియా, ఇండోనేషియా, యూ ఎస్ ఏ తదితర దేశాలు పాల్గొన్నాయి.అంతరిక్షంలో మానవుని మనుగడకు కావలసిన అనుకూల పరిస్థితులును ఎలా సమకూర్చుకోవాలని విద్యార్థులు చేసిన సృజనాత్మక ఆవిష్కరణకు దక్కిన ప్రతిఫలం, 4 మొదటి బహునుతులు, 13 ద్వితీయ బహుమతులు, 9 తృతీయ బహుమతులు 32 గౌరవ ప్రదమైన ప్రస్తావన బహుమతులు మొత్తం 58 బహుమతులు గెలుచుకున్నారు నారాయణ విద్యార్థులు.ప్రాజెక్టులో విజేతలుగా నారాయణ పాఠశాల విద్యార్థులు నిలవడం ఎంతో గర్వకారణం అని పాఠశాల. జి.యం.గోపాల్ రెడ్డి, ఎజీయం బాలపరమేశ్వర్ రావ్, ఆర్ఎండి మనోహర్, హైస్కూల్ కొఆర్డినేటర్ మహ్మద్ ఆజాద్, ఏ ఓ శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ డీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ ప్రాజె క్టులో విజేతలుగా నిలిచిన వారిని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడంలో సహకరించిన ఉపాధ్యాయ బృందంని, ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా నారాయణ పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ ప్రాజెక్లో ఏ.వెంకట సిద్దార్థ (టీమ్ లీడ్) నేహారెడ్డి, ధనుష్, హిమశ్రీ, ప్రణిత, దీక్షిత, ప్రణతి, హర్షిక, జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.





